**AIDS** info net www.aidsinfonet.org

SAATHII Solidarity and Action Against The HIV Infection in India

# హెచ్.ఐ.వి వైద్యం మధ్యలో అంతరాయాలు

## TREATMENT INTRRUPTIONS

Fact Sheet No. - 406

**వైద్యంలో అంతరాయం కలిగించుట అంటే ఏమిటి?**

పరిశోధకులు కొన్ని కారణాల వలన ఆంటీరిట్రొవైరల్ థెరపీ (ART) లో కలిగే అంతరాయాలను స్టక్చర్డ్ లేదా స్ట్రాటజిక్ చికిత్స అవరోధాలు థెరపీ అంటారు.

అంతరాయం సమయంలో వైరల్ లోడ్ పెరుగం వలన సిడి4 సంఖ్య తగ్గిపోతుంది. కొన్ని రోగులలో కనిపించే లక్షణాలు హెచ్.ఐ.వి కొత్తగా సోకిన వారిలో కనిపించిన విధంగా కూడా ఉంటాయి. (దీని మీద మరింత సమాచారం కొరకు 103 పత్రిక చూడండి).

అంతరాయం తరువాత మళ్ళీ చికిత్స మొదలు పెడితే వారిలో ఇతర వ్యాధి ఋగ్మతులు కనిపిస్తాయి. అవి వారికి మొదటిసారిగా వైద్యం తీసుకున్నప్పుడు కనిపించిన లక్షణాలు లాగా ఉంటాయి. వారు వైద్యం కొనసాగించుటకు కూడా కష్టమౌతుంది మందులు సరిగ్గా తీసుకొనుట కూడా కష్టం అవుతుంది. వైద్యంలో కలిగే అనేక అంతరాయాలను పరిశీలించుటకు అనేక కారణాలు ఉన్నవి.

**రోగం సోకగానే చికిత్స పెడితే తొందరగా రోగం తగ్గిపోతుంది అని అనుకున్నారు. కానీ ఈ పద్ధతి ఉపయోగపడలేదు. అందుకు చాలా కారణాలు ఉన్నవి.**

1. మొదటిగా చాలా మందికి రోగం రాగానే దాని గురించి తెలియదు ఇంక ఆ హెచ్.ఐ.వి రోగం కొన్ని నెలలకు ఎక్కువ అవుతుంది. తరువాత దానిని నిర్ధారించుకునేసరికి ఆలస్యం అయిపోతుంది. పరిశోధకులకు కూడా ఎటువంటి రోగులు చికిత్స తీసుకొనుట ఆపవచ్చో తెలియదు క్రొత్తగా చేస్తున్న పరిశోధనలలో ముఖ్యంగా కనుక్కున్నది ఏమంటే ఈ జబ్బుతో బాధపడుతున్న రోగులలో వారియొక్క వ్యాధి నిరోధక శక్తి హెచ్.ఐ.వి. వ్యాధి నుండి కాపాడుటలేదు.

2. **వైద్య మార్గదర్శకాలు పాటించకుండా వైద్యం మొదలు పెట్టుట:** వైద్యులు హెచ్.ఐ.వికి వైద్యం మొదలు పెట్టుటకు ముందుగా నిర్ధారించబడిన సిడి4 సంఖ్య స్థాయిని అనుసరిస్తారు. కానీ కొంత మంది రోగులు చికిత్స ప్రారంభం చేయుటకు కావల్సిన సిడి4 సంఖ్య కన్నా తక్కువగా ఉన్నప్పుడు లేదా ఎక్కువగా ఉన్నప్పుడు వైద్యం ప్రారంభిస్తారు. అటువంటి సమస్య వచ్చినప్పుడు వైద్యం ప్రారంభిస్తారు. అటువంటి సమస్య వచ్చినప్పుడు కొంత మంది వైద్యులు వైద్యం మధ్యలో ఆపివేసి సిడి4 సంఖ్య కావలసిన స్థాయికి చేరినప్పుడు మరల వైద్యం ప్రారంభిస్తారు. ఇటువంటి సమస్యను అధిగమించుటకు హెచ్.ఐ.వి. రోగులు వారి యొక్క వైరల్ లోడు మరియు సిడి4 సంఖ్య ఎప్పటికి అప్పుడు పరీక్షలు చేయించుకొని తెలుసుకుంటూ ఉండాలి.

3. మధ్య మధ్యలో వైద్యం ఆపి మరలా వైద్యం మొదలు పెట్టే విధానం (Intermittent Therapy) వలన కలుగు దుష్ప్రభావాలను మరియు ఖర్చును తగ్గించ వచ్చు:

వైద్య నిపుణులు వైద్యం మధ్యలో ఆపుట వలన కలిగే ఉపయోగాలను పరిశీలించి చూశారు. వీలు అయినంతవరకూ మందులు తక్కువగా వాడి వ్యాధిని తగ్గించుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. కాని మధ్యలో వైద్యం ఆపి పరిశీలనచేస్తూ ఉంటే వ్యాధి తీవ్రత ఎక్కువ అయ్యి కొంతమంది రోగులు చనిపోవుట జరుగు

తుంది. అందువలన లాంటి పరిశోధనలు ఆపివేశారు. రెండు వేరువేరు పద్ధతులలో చికిత్సలో అంతరాయం కలిగించే విధానాలను పరిశీలించి చూశారు. మొదటి పద్ధతిలో వైద్యం క్రమ పద్ధతిలో మందులు ఆపి తిరిగి మరలా మొదలుపెడ్తూ పరిశీలన చేశారు.

రెండవ పద్ధతిలో సిడి4 సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడు మందులు ఇచ్చి తక్కువగా ఉన్నప్పుడు మందులు ఆపి పరిశీలన చేసి చూశారు కాని ఈ రెండు పద్ధతులు సరిగా ఉపయోగపడలేదు.

4. కొన్నిసార్లు మందులవలన కలిగే ఇతర బుగ్మతలను తగ్గించుట కొరకు మందులు ఆపవచ్చును. కొందరు రోగులలో ఈ మందులవలన చాలా ప్రమాదకరమైన ఇతర బుగ్మతలు కల్గుతాయి. కొన్ని సమయాలలో వీరికి మందులు మార్చవచ్చును. మరి కొన్ని సమయాల్లో చాలా వరకు మందులు వాడినప్పుడు కొన్ని రోజులు వైద్యం ఆపవచ్చును. అదువలన ఇతర బుగ్మతల నుండి కోలుకుంటారు.

5. కొందరు వైద్యులు క్రొత్త మందులు వస్తాయని అవి తెల్సినప్పుడు వైద్యం ఆపుతారు. ప్రస్తుతం ఉన్న మందులు రోగికి పనిచేయని పరిస్థితులలో క్రొత్త మందుల కొరకు చికిత్స ఆపుతారు. కొన్ని సమయాలలో హెచ్.ఐ.వి కలుగ చేసే క్రిములు ప్రస్తుతం ఉన్న మందులకు తగ్గవు. (మరింత సమాచారం కొరకు 126 సమాచార పత్రం చూడవలెను).

ఒక్కోసారి వైద్యం ఆపినప్పుడు కొన్ని రకాల క్రిములు విపరీతంగా పెరిగిపోతాయి. అవి మరల మందులు వాడినా కూడా తగ్గవు అలాంటప్పుడు రోగులు మందులను క్రమంతప్పకుండా తీసుకోవడం చాలా అవసరం వైద్యం మధ్యలో ఆపాలనుకున్నప్పుడు వైద్యునితో తప్పని సరిగా సంప్రదించాలి. వైరల్ లోడును మరియు సిడి4 సంఖ్యను చాలా జాగ్రత్తగా పరిశీలించుకుంటూ ఉండాలి. అవకాశవాద వ్యాధులను నయం చేసుకొనుటకు కూడా వైద్యం మధ్యలో ఆపరాదు.

ఎయిడ్స్ ఉన్న రోగులకు ఎయిడ్స్‌కు సంబంధించిన ఇతర వ్యాధులు తప్పనిసరిగా వస్తాయి. కనుక ఈ విధంగా వచ్చిన ఇతర వ్యాధులను నయం చేసుకొనుటకు మందులు మధ్యలో ఆపరాదు. మరియు ఇటువంటి సమయాలలో వైరస్ లోడ్ పెరిగి సిడి4 సంఖ్య తగ్గుతుంది. సిడి4 సంఖ్య తగ్గినప్పుడు ప్రమాదం మరింత ఎక్కువ అవుతుంది. ఒకవేళ 50 సిడి4 సంఖ్య ఉన్నప్పుడు అందులో నుండి మరొక పది సిడి4 సంఖ్య తగ్గితే ప్రమాదకరం అవుతుంది. ఈ అవకాశవాద వ్యాధులను తగ్గించుకొనుటకు మందులు మధ్యలో ఆపరాదు. హెపిటైటీస్ బి వ్యాధితో బాధపడే రోగులు ఎఆర్‌టి మందులు ఆపుటవలన వ్యాధి యొక్క తీవ్రత ఎక్కువ అవుతుంది.

మందులు మధ్యలో ఆపి మొదలు పెట్టటం వలన క్రిములు మందులకు నిరోధకత పెంచు కుంటాయి. దీని వలన రోగ కారకమైన క్రిముల మీద మందులు పని చెయ్యవు.

రోగులు చికిత్స ఆపి మరల మొదలు పెట్టేటప్పుడు చాలా సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. దీని వలన ఇతర బుగ్మతలు మరియు మానసికవత్తిడి కల్గుతుంది.

**ముగింపు సమాచారం :** హెచ్.ఐ.వి రోగులు అనేక కారణాల వలన చికిత్స మధ్య మధ్యలో ఆపుతూ ఉంటారు ఇలా మధ్యలో ఆపితే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అటువంటప్పుడు కొన్ని రోజులు మందులు ఆపవచ్చు.

ఏదిఏమైనప్పటికి వ్యాధి పెరుగుదల ఎలా ఆపాలి మరియు ఇతరులకు అంటుకోకుండా ఉండటానికి కావల్సిన జాగ్రత్తల గురించి సరి అయిన అవగాహన ఉండాలి.

ఇప్పటి వరకు చికిత్స వ్యాధిలో కలిగే అనే అంతరయాల గురించి జరిగిన అనేక పరిశోధనల వలన ఏవిధమైన ఉపయోగం కనపడలేదు.